అంబరాన్నంటిన క్రిస్మస్ సంబరాలు





మెథడిస్ట్ చర్చిలో ..

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి నుంచే చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. సోమవారం క్రిస్టియన్ సోదర సోదరీమణుల నడుమ మత పెద్దలు క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. క్రిస్మస్ చెట్లు, శాంతాక్లాజ్, విశేషంగా ఆకట్టుకున్నాయి. – అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం





వేడుకల్లో బ్రదర్ రేవ్ బ్రదర్ షజాన్ ఆంథోని, బీఆర్ఎస్ నాయకుడు ఎస్.ధన్‌రాజ్



టోలిచౌకీ సెయింట్ మైకెల్స్ చర్చిలో క్రిస్మస్ సందేశం వినిపిస్తున్న ఫాదర్ శేఖర్‌రెడ్డి



అల్లూరి సీతారామరాజు నగర్‌లో క్రిస్మస్ వేడుకల్లో జీవన్‌సింగ్ తదితరులు



మెథడిస్ట్ చర్చిలో ప్రార్థనలు చేసిన ఎమ్మెల్సీ కవిత, మాజీ కార్పొరేటర్ మమతా గుప్తా



కేక్ కట్‌చేసిన బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఠాకూర్ జీవన్‌సింగ్ తదితరులు



జియాగూడ క్రైస్టనిస్సి చర్చిలో కేక్ కట్‌చేసిన పాస్టర్ రాజ్‌కుమార్ తదితరులు



క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్‌చేస్తున్న మహిళలు



అంబేడ్కర్‌నగర్ చర్చిలో..



బాప్టిస్ట్ చర్చిలో..



సందేశం ఇస్తున్న పాస్టర్ ప్రభు కిరణ్



లక్డికాపూల్‌లోని లూథరన్ చర్చిలో..



క్రిస్మస్ వేడుకల్లో చిన్నారులతో శ్రీకాంత్‌చారి తదితరులు

రమణీయం.. భరతనాట్యం



గన్‌ఫౌండ్రీ: ప్రముఖ నృత్య గురువు డాక్టర్ చిత్ర నారాయణన్ శిష్యురాలు ఎర్రం రెడ్డి శ్రీ హన్షిక, ముత్యాల వర్షిణిల భరతనాట్య ఆరంగేట్రం సోమవారం కనుల పండువగా సాగింది. పుష్పాంజలి, వర్ణం, అన్నమయ్య కీర్తన, ఓంకార రూపిణి, తిల్లాన వంటి పలు అంశాలపై చక్కటి హావాభావాలతో సాగిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రముఖ సినీ నటుడు సుమన్ మాట్లాడుతూ..1985 నుంచి కొన్ని వేల మంది నృత్య కళాకారులను తీర్చిదిద్దిన నృత్యగురువు చిత్ర ఆదర్శనీయురాలన్నారు. ఈ కార్యక్రమంలో సినీ దర్శకులు బీమినేని శ్రీనివాసరావు, ఎం.శివ, కుటుంబసభ్యులు, నృత్య ప్రియులు పాల్గొన్నారు.

గొప్ప పండుగ క్రిస్మస్: ఎమ్మెల్సీ కవిత



గన్‌ఫౌండ్రీ: ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా చేసుకునే గొప్ప పండుగ క్రిస్మస్ అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని అబిడ్స్‌లోని మెథడిస్ట్ సెయింటనరి చర్చిలో ఆమె హాజరై ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రభు ఆశీస్సులతో ప్రజలంతా సుఖః సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత, ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాజు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఆదర్శ శరణ్ దంపతుల అవార్డు ప్రదానం



అవార్డు అందుకున్న నాగ్‌నాథ్ మాశెట్టి, జగదేవీ మాశెట్టి దంపతులు

చార్మినార్: పాతబస్తీ కోకర్‌వాడికి చెందిన టీఎస్ బసవ కేంద్రం అధ్యక్షుడు నాగ్‌నాథ్ మాశెట్టి, జగదేవీ మాశెట్టి దంపతులు మైసూర్‌లో సోమవారం సాయంత్రం ఉత్తమ ఆదర్శ శరణ్ దంపతుల అవార్డు–2023 అందుకున్నారు. శరణు విశ్వ వచన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకటించిన అవార్డును మైసూర్‌లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో శరణు విశ్వ వచన ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వచన కుమార స్వామి, రూప కుమార స్వామి తదితరులు వారికి మెమెంటోతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు.

అయోధ్య అక్షింతల ఊరేగింపు



అక్షింతల ఊరేగింపు నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

గౌలిపురా: అయోధ్య రామ మందిరం నుంచి వచ్చిన అక్షింతలు (కలశం)ను గౌలిపురా డివిజన్‌లోని పూలబండ, పంచముఖి ఆలయం, లాల్‌దర్వాజా, శ్రీకృష్ణ దేవాలయ ప్రాంతాల్లో బీజేపీ నాయకులు సోమవారం ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.రమేష్ యాదవ్, సత్యవీర్, రవి, మహేష్, సంతోష్, ప్రవీణ్, రఘువీర్, రాము తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ వ్యాప్తికి నిరంతర కృషి



ప్రిన్సిపల్ బ్రదర్ షజాన్ ఆంథోనికి అవార్డు అందజేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

అబిడ్స్: విద్యారంగ వ్యాప్తికి నిరంతరం కృషి చేస్తానని అబిడ్స్ లిటిల్ ఫ్లవర్ పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ షజాన్ ఆంథోని పేర్కొన్నారు.విద్యారంగంలో కొన్ని సంవత్సరాలుగా విశిష్ట సేవలందిస్తున్న బ్రదర్ షజాన్ ఆంథోనికి ఎమినెంట్ క్రిస్టియన్స్ ఉత్తమ విద్యారంగవేత్తగా అవార్డును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆయనకు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా బ్రదర్ షజాన్ ఆంథోని మాట్లాడుతూ..విద్యార్థులకు బాల్య దశ నుంచే విద్యతో పాటు సాంస్కృతిక, సామాజిక, ఇతర రంగాల్లో కూడా రాణించే విధంగా నిరంతరం పాటుపడుతున్నట్లు తెలిపారు. సామాజిక సేవపై విద్యార్థులకు చిన్నప్పటి నుంచే అవగాహన కల్పించడం ద్వారా పెద్ద అయిన తర్వాత వారిలో సామాజిక దృక్పథం వస్తుందని ఆయన అన్నారు. తమ లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థల విద్యార్థులు ప్రపంచస్థాయిలో పలు రంగాల్లో అగ్రగామిగా ఉండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

జీఎన్ఐటీఎస్‌లో ఇమేజ్ ఫ్యుజన్‌పై అవగాహన



గోల్కొండ: ఇమేజ్ ఫ్యుజన్ నూతన వ్యూహాత్మక ఏకీకరణపై అవగాహన ఉండాలని డాక్టర్ సి.పద్మజ అన్నారు. ఇమేజ్ ఫ్యుజన్ టెక్నిక్స్ అండ్ అప్లికేషన్స్ ఫర్ ఎన్‌హ్యాన్స్‌డ్ విజువల్ పర్ఫెక్షన్‌పై సోమవారం షేక్‌పేట్‌లోని జి.నారాయణమ్మ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో వర్క్‌షాప్ జరిగింది. ఏఐసీటీఈ వారి అటల్ అకాడమీ సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమంలో బెంగళూరు, హైదరాబాద్ జేఎన్‌టీయూహెచ్, ఎన్ఐటీ వరంగల్ తదితర విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రొఫెసర్లు పాల్గొని ఇమేజ్ ఫ్యుజన్‌పై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి.టి.ఎస్, కళాశాల ప్రిన్సిపల్ కె.రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్య సేవలను పరిశీలిస్తున్న మాధవీలత, ఫీరాసత్ అలీ బాక్రీ

చార్మినార్: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని విరించి ఆసుపత్రి చైర్ పర్సన్ మాధవీలత కోరారు. వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని బీజేపీ మెడికల్ సెల్ ఆధ్వర్యంలో బీజేపీ మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ దారుషిఫాలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌ను ఆమె ప్రారంభించి వైద్య సేవలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాండు యాదవ్, ఉమామహేందర్, షఫత్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దత్త జయంతి



పూజల్లో పాల్గొన్న నాయకులు

గౌలిపురా: దత్త జయంతి సందర్భంగా లాల్‌దర్వాలోని దత్తాత్రేయ స్వామి ఆలయంలో స్వామివారికి సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగాయి. గౌలిపురా మాజీ కార్పొరేటర్ ఆలె జితేంద్ర, ఆలయ ధర్మకర్త ప్రసాద్ దీక్షిత్, భక్తులు జి.ప్రసాద్ కుమార్, ఇ.సుమన్ కుమార్ ముదిరాజ్, జి.రాఘుకాంత్, కె.సాయికుమార్, రామన్ రాజు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం: డీసీపీ సాయి చైతన్య



క్రికెట్ ఆడుతున్న డీసీపీ సాయి చైతన్య

చాంద్రాయణగుట్ట: శారీరక ధృడత్వం కోసం క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని దక్షిణ మండలం డీసీపీ సాయి చైతన్య అన్నారు. అలియాబాద్ పూల్ బాగ్ ప్లే గ్రౌండ్‌లో రెండు రోజుల పాటు కొనసాగిన 'టైగర్ నరేంద్ర మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్–3'ముగింపు వేడుకలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని..కాసేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ప్రోత్సహించారు. బీజేపీ నాయకుడు ఉదయ్ కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో మొత్తం 16 జట్లు పాల్గొనగా..పూల్‌బాగ్ క్రికెట్ క్లబ్ విజేతగా నిలిచింది. విరాట్ క్రికెట్ క్లబ్ రన్నరప్‌గా నిలిచింది. విజేత జట్టుకు ఈ సందర్భంగా డీసీపీ ట్రోఫితో పాటు రూ.20 వేల నగదును, రన్నరప్ జట్టుకు రూ.8 వేల నగదు, ట్రోఫిని బీజేపీ కార్పొరేటర్లు ఆలే భాగ్యలక్ష్మి, ఎ.వినయ్ కుమార్‌తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మండలం అదనపు డీసీపీ షేక్ జహంగీర్, గౌలిపురా మాజీ కార్పొరేటర్ ఆలే జితేంద్ర, బీజేపీ నాయకులు ఉమామహేంద్ర, కౌడీ మహేందర్, ప్రశాంత్, ధర్మతేజ తదితరులు పాల్గొన్నారు.

వాజ్‌పేయి సేవలు చిరస్మరణీయం

దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జయంతిని అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ నాయకులు వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వాజ్‌పేయి దేశానికి సేవలను కొనియాడారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. పలు ప్రాంతాల్లో పండ్లు పంపిణీ చేశారు. – అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం



కేక్ కట్‌చేస్తున్న కార్వాన్ బీజేపీ ఇన్‌చార్జ్ అమర్‌సింగ్, సుభాష్ కుమార్ వాఘ్మారే



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజాసింగ్, ముక్క కృష్ణాగుప్తా, వనమాల గోపాల్

వేడుకల్లో రాష్ట్ర బీజేపీ కార్యాలయ కో ఆర్డినేటర్ గోపాల్‌జీ, ఉమాశంకర్, ప్రాచీ జైన్ తదితరులు





నివాళులర్పిస్తున్న గోషామహల్ బీజేపీ నాయకులు నట్రాజ్ నాందారి, కృష్ణ, రమేష్‌లాల్ యాదవ్



కోఠి ఈఎన్‌టీ ఆసుపత్రిలో.. కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్



గౌలిపురా మార్కెట్‌లో..



సరస్వతీ శిశుమందిర్‌లో..



గుడిమల్కాపూర్‌లో.. దేవర శ్రీనివాస్ తదితరులు

ఎస్సీ, ఎస్టీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జగన్నాథం



నియామకపత్రం అందుకుంటున్న జగన్నాథం

గోల్కొండ: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జాతీయ ఎస్సీ, ఎస్టీ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా టోలిచౌకీ అక్బర్‌పురాకు చెందిన పి.జగన్నాథం నియమితులయ్యారు. ఆయన సోమవారం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టి.రాజలింగం చేతుల మీదుగా నియామక ఉత్తర్వులను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్రంతో పాటు రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నా కూడా దళితులు వారు ఆశించిన స్థాయిలో అభివృద్ధి ఫలాలను అందుకోలేక పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టి.కన్నయ్య తదితరులున్నారు.

రామ మందిరం అక్షింతల కలశ పాత్రలకు పూజలు



కార్యక్రమంలో అక్షింతల కలశ పాత్రతో పాల్గొన్న వీహెచ్‌పీ నాయకులు, రామ భక్తులు

చార్మినార్: అయోధ్యలోని శ్రీరామ్ జన్మభూమి తీర్థ క్షేత్ర నుంచి నగరానికి వచ్చిన రామ మందిరం అక్షింతలతో రామ భక్తులు, విశ్వ హిందూ పరిషత్, బీజేపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లాల్ దర్వాజ శివాలయం నుంచి అక్షింతల కలశ పాత్రను తలపై పెట్టుకుని లాల్‌దర్వాజ సింహవాహినీ ఆలయం తదితర ప్రాంతాల్లో రామ భక్తులు ప్రదర్శన నిర్వహించారు. అక్షింతలతో కూడిన కలశ పాత్రలను పాతబస్తీలోని వివిధ ఆలయాలకు చెందిన భక్తులు తమ వెంట తీసుకెళ్లారు. దారిపొడవునా భక్తి గీతాలు ఆలపిస్తూ ముందుకు కదిలిన రామ భక్తులకు స్థానిక ప్రాంతాలకు చెందిన భక్తులు పూలు చల్లుతూ అడుగడుగునా ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రామ భక్తులతో పాటు వీహెచ్‌పీ తెలంగాణ ప్రాంత సంఘటన కార్యదర్శి ముదుపు యాదగిరిరెడ్డి, సహకార్యదర్శి లక్ష్మీనారాయణ, చార్మినార్ జిల్లా రామ జన్మభూమి కన్వీనర్ రమేష్, కో–కన్వీనర్ విశాల్ ప్రసాద్, రామాంజనేయులుతో పాటు సభ్యులు విశాల్ సూనూర్‌కర్, ముఖేష్, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం శ్మశాన వాటికలను శుభ్రం చేయాలి



దబీర్‌పురా బడే ఖబ్రస్తాన్‌లో ఎంబీటీ అధికార ప్రతినిధి అంజదుల్లాఖాన్

చార్మినార్: రాబోయే రెండు నెలల కాల వ్యవధిలో షబ్బే ఖదర్ ఉన్నందున వెంటనే ముస్లిం శ్మశాన వాటికలను శుభ్రం చేయలని ఎంబీటీ అధికార ప్రతినిధి అంజదుల్లాఖాన్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ఎంబీటీ పార్టీ నాయకులతో కలిసి డబీర్‌పురాలోని బడే ఖబ్రస్తాన్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సాధ్యమైనంత వెంటనే జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులు వెంటనే స్పందించి శ్మశాన వాటికలను శుభ్రం చేయించాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ



గౌలిపురా: లాల్‌దర్వాజాలో సోమవారం కె.ప్రశాంత్ కుమార్, రోహిత్ కన్నెస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చార్మినార్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కె.వెంకటేష్ పాల్గొని స్వామి వారికి పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నవీన్ కుమార్ గురుస్వామి నేతృత్వంలో నిర్వహించిన పడిపూజలో గణేష్ గురు స్వామి, దీపక్ స్వామి, బీఆర్ఎస్ నేత కె.యశ్వంత్ కుమార్ మేరు తదితరులు పాల్గొన్నారు.

27న సిటీ కళాశాలలో అతిథి అధ్యాపకుల కోసం ఇంటర్వ్యూ

చార్మినార్: ప్రభుత్వ సిటీ కళాశాలలో 2023–24 సంవత్సరానికి తాత్కాలిక అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థులు ఈనెల 27న ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూకి హాజరుకావాలని ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. బయో టెక్నాలజీ విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టుకు గాను పోస్టు గ్రాడ్యుయేషన్‌లో 55 శాతం మార్కులు సాధించిన అభ్యర్థులు అర్హులని, పీహెచ్డీ, ఎం.ఫిల్, నెట్, స్లెట్ వంటి అదనపు అర్హతలతో పాటు బోధనానుభావం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఆసక్తి కలిగిన అర్హులైన అభ్యర్థులు తమ అర్హతలు ధ్రువీకరణ పత్రాలు తీసుకుని కళాశాలలో బయోటెక్నాలజీ శాఖాధిపతిని సంప్రదించాలన్నారు.

నీలోఫర్‌లో ఇద్దరు శిశువులు మృతి

నాంపల్లి: నీలోఫర్ ఆసుపత్రిలో ఇద్దరు చిన్నారులు చనిపోయారు. చనిపోయిన ఇద్దరు వేర్వేరు కారణాలతో చికిత్స పొందుతూ ఊపిరి వదిలారు. పుట్టుకతోనే గుండెలో రంధ్రం ఉన్న రెండు నెలల చిన్నారి ఈనెల 15న ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరారు. ఆసుపత్రిలో చేరిన చిన్నారి పరిస్థితి విషమించడంతో మృత్యువాతపడ్డారు. అలాగే ఈ నెల 23న నాగర్ కర్నూలు జిల్లాకు చెందిన 40 రోజుల వయస్సు కలిగిన చిన్నారి ముఖంపై ఎలుక కాటుతో, అనియంత్రిత రక్తస్రావంతో బాధపడుతున్న శిశువు నీలోఫర్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరారు. అయితే చికిత్స పొందుతూ శిశువు మృతి చెందినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి తెలిపారు.